ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 05.12.2024 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ ప్రయోజనాలపై అనుమానాస్పద దాడుల అంశంపై గందరగోళం నెలకొనడంతో రాజ్యసభ మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది.
2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు భువనేశ్వర్‌లో జరిగే ఒడిషా యూనివర్శిటీ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ టెక్నాలజీ 40వ స్నాతకోత్సవానికి హాజరవుతారు.
3. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా బీజేపీ సీనియర్ నేత దేవేంద్ర ఫడ్నవీస్ ఈరోజు ప్రమాణ స్వీకారం చేస్తారు.
4. సాంకేతిక సమస్య కారణంగా నిన్న వాయిదా పడిన యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ PROBA-3 అంతరిక్ష నౌక ప్రయోగాన్ని ఇస్రో ఈ రోజు నిర్వహిస్తుంది.

---------------------------

**RAJYA SABHA - ADJOURNED**

దేశ ప్రయోజనాలపై అనుమానాస్పద దాడుల అంశంపై గందరగోళం నెలకొనడంతో రాజ్యసభ మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. సభ మొదట సమావేశమైనప్పుడు జీరో అవర్‌లో బీజేపీ ఎంపీ సుధాన్షు త్రివేది ఈ అంశాన్ని ప్రస్తావించినప్పుడు ఛైర్మన్ జగ్‌దీప్ ధంఖర్ ఇది తీవ్రమైన విషయమని నిర్ణీత సమయానికి మించి మాట్లాడటానికి అనుమతించారు. ఈ నిర్ణయంపై విపక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అంశంపై మాట్లాడేందుకు విపక్ష

సభ్యులను కూడా అనుమతిస్తామని రాజ్యసభ ఛైర్మన్ హామీ ఇచ్చినప్పటికి విపక్ష ఎంపీలు గందరగోళం సృష్టింటడంతో  ఛైర్మన్ సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు.

**NSD**

--------------------------

**OPPOSITION-PROTEST**
ప్రముఖ వ్యాపార సంస్థ లంచం ఆరోపణలపై ప్రతిపక్ష ఎంపీలు ఈరోజు పార్లమెంట్ లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ ఎంపీలతో పాటు డీఎంకే, ఆర్జేడీ తదితర పార్టీల నేతలు నిరసనలో పాల్గొన్నారు. దీనిపై జేపీసీ విచారణ జరిపించాలని వారు నినాదాలు చేశారు. మరోవైపు పార్లమెంట్ హౌస్‌లో విపక్షాల నిరసనపై కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్ మండిపడ్డారు.

**NSD**

---------------------

**ODISHA - PREZ VISIT**
మంగళవారం నుంచి సొంత రాష్ట్రం ఒడిశాలో ఐదు రోజుల పర్యటనలో ఉన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు భువనేశ్వర్‌లో జరిగే ఒడిషా యూనివర్శిటీ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ టెక్నాలజీ 40వ స్నాతకోత్సవానికి హాజరవుతారు. భువనేశ్వర్ జ్యుడీషియల్ కోర్టు కాంప్లెక్స్, 55 కోర్టు గదులు, రికార్డు గదులు, లైబ్రరీ కాన్ఫరెన్స్ హాల్‌తో పాటు అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఐదు అంతస్తుల భవనాన్ని కూడా రాష్ట్రపతి ఈ రోజు ప్రారంభిస్తారు. రాష్ట్రపతి రేపటి నుంచి సొంత జిల్లా

మయూర్‌భంజ్‌ను సందర్శించి జన్మస్థలమైన ఉపర్‌బెడ గ్రామస్తులతో సంభాషిస్తారు. రాయ్‌రంగ్‌పూర్‌లోని మహిళా మహావిద్యాలయంలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కూడా సంభాషిస్తారు. రాయ్‌రంగ్‌పూర్‌లో బంగిరిపోసి-గోరుమహిసాని, బురామారా-చకులియా బాదంపహార్-కెందుజార్‌ఘర్ రైల్వే లైన్‌లు, గిరిజన పరిశోధన అభివృద్ధి కేంద్రం, దండ్‌బోస్ విమానాశ్రయం సబ్-డివిజనల్ ఆసుపత్రికి కూడా ముర్ము శనివారం శంకుస్థాపన చేస్తారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా భువనేశ్వర్‌లో భద్రతను కట్టుదిట్టం చేశారు.

**NSD**

------------------------------

**REV. MAHA - SWEARING-IN**

మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా బీజేపీ సీనియర్ నేత దేవేంద్ర ఫడ్నవీస్ ఈరోజు ప్రమాణ స్వీకారం చేస్తారు. ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఫడ్నవీస్ తో పదవీ ప్రమాణం చేయిస్తారు. నిన్న బీజేపీ శాసనసభా పక్షనేతగా ఫడ్నవీస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిత్రపక్షాలైన శివసేన అధినేత ఏక్‌నాథ్ షిండే, ఎన్‌సిపి అధినేత అజిత్ పవార్ లతో కలిసి ఫడ్నవీస్ నిన్న గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిందింగా గవర్నర్ ఫడ్నవీస్ ను ఆహ్వానించారు. మహారాష్ట్ర 21వ ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఆయనతో పాటు రాష్ట్ర కేబినెట్ మంత్రులు కూడా ప్రమాణస్వీకారం చేస్తారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీనియర్ కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పార్టీ నాయకులు, మహాయుతి నేతలు

ఈ కార్యక్రమానికి హాజరవుతారు. ప్రమాణస్వీకారోత్సవానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. దేవేంద్ర ఫడ్నవీస్ మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా మూడోసారి బాధ్యతలు చేపట్టనున్నారు.

**NSD**

----------------------------

**BHUTAN KING-VISIT**

భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నామ్‌గేల్ వాంగ్‌చుక్, రాణి జెట్సన్ పెమా వాంగ్‌చుక్ ఈరోజు నుంచి రెండు రోజుల పాటు మన దేశంలో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా భూటాన్ రాజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశం అవుతారు. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్, ప్రభుత్వ సీనియర్ అధికారులు కూడా భూటాన్ రాజుతో సమావేశం అవుతారు. భారత్, భూటాన్ దేశాల మధ్య స్నేహం, సహకారం ప్రత్యేక సంబంధాలు, పరస్పర అవగాహన చిరకాలంగా కొనసాగుతున్నాయి. ఈ పర్యటన రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సహకారం, భాగస్వామ్యాన్ని విస్తరించేందుకు దోహదపడుతుందని భావిస్తున్నారు.

**NSD**

------------------------

**JHARKHAND-CABINET EXPANSION**

జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ తన మంత్రివర్గాన్ని ఈరోజు విస్తరించనున్నారు. మధ్యాహ్నం రాంచీలోని రాజ్‌భవన్‌లో జరిగే కార్యక్రమంలో గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ మంత్రులతో ప్రమాణం చేయిస్తారు. మొత్తం పదకొండు మంది మంత్రులను మంత్రివర్గంలోకి తీసుకోనున్నారు. జేఎంఎం నుండి ఆరుగురు, కాంగ్రెస్ నుండి నలుగురు, ఆర్జేడీ నుంచి ఒకరు మంత్రులుగా ఉంటారు.

జేఎంఎం ప్రధాన కార్యదర్శి సుప్రియో భట్టాచార్య మాట్లాడుతూ జార్ఖండ్‌లోని అన్ని ప్రాంతాలకు మంత్రివర్గం ప్రాతినిధ్యం వహిస్తుందని తెలిపారు. జార్ఖండ్ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ నవంబర్ 28న ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే..

**NSD**

-----------------------

**ISRO - PROBA 3**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో ఉపగ్రహంలో సాంకేతిక సమస్య కారణంగా వాయిదా వేసిన యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ PROBA-3 అంతరిక్ష నౌక ప్రయోగాన్ని ఈ రోజు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి సాయంత్రం 4 గంటల 12 నిమిషాలకు PSLV-C59లో ప్రయోగిస్తారు. అంతకుముందు నౌకను నిన్న సాయంత్రం 4 గంటల 8 నిమిషాలకు ప్రారంభించాల్సి ఉంది. ISRO ద్వారా PROBA 3 ఉపగ్రహాలను ప్రయోగించడం ISRO ఇంజనీరింగ్ శ్రేష్ఠతకు ఉదాహరణగా భావిస్తారు. ఇది PSLV 61వ అంతరిక్ష నౌక.

**NSD**

-----------------------------

**IMD-WEATHER**

అరేబియా సముద్రం ఉత్తర, తూర్పు-మధ్య నైరుతి ప్రాంతాలలో ఈరోజు వాతావరణ పరిస్థితి అల్లకల్లోలంగా ఉంటుందని భారత వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, కర్ణాటక, కోస్తా ఆంధ్ర ప్రదేశ్, యానాం, రాయలసీమల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని ఆ శాఖ

తెలిపింది. ఈ ప్రాంతాల్లోని మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లవద్దని సూచించింది. రాబోయే 3 రోజుల్లో దేశంలోని వాయువ్య ప్రాంతంలో కనిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా 3 నుండి 4 డిగ్రీల సెల్సియస్ తగ్గుతాయని అంచనా వేసింది. ఢిల్లీ, ఎన్‌సిఆర్‌లో ఉదయం, రాత్రి వేళల్లో పొగమంచు ఉంటుందని వాతావరణ శాఖ తెలియజేసింది.

**NSD**

-------------------------

**HOCKEY FINAL**

ఒమన్ లోని మస్కట్లో జరుగిన పురుషుల హాకీ జూనియర్ ఆసియా కప్  2024 ఫైనల్  మ్యాచ్ లో పాకిస్థాన్ పై 5-3 తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. ఈ విజయంతో భారత్ ఐదవ సారి విజేతగా నిలిచింది. ఇంతకుముందు భారత్ 2004 2008,2015, 2023లో విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ లో భారత జట్టు లో  అరేయ్ జీత్ సింగ్  నాలుగు గోల్స్ చేసి కీలక పాత్రను పోషించారు. దిల్ రాజ్ సింగ్ ఒక గోల్ చేశారు. పాకిస్తాన్ జట్టులో సోఫియాన్ ఖాన్ రెండు గోల్స్, హన్మన్ షాహిద్ ఒక గోల్ చేశారు.

**NSD**

---------------------------

**TRUMP - ATKINS NOMINATION**

అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ - అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ కమిషన్ మాజీ కమిషనర్ - పాల్ అట్కిన్స్‌ను ఏజెన్సీ ఛైర్మన్‌గా నామినేట్ చేశారు. పాల్ నిబంధనలను ఖచ్చితంగా పాటించే వ్యక్తి అని సామాజిక

మాధ్యమంలో ట్రంప్ తెలిపారు. పాల్ అట్కిన్స్ గతంలో అధ్యక్షుడు జార్జ్ W. బుష్ హయాంలో 2002 నుండి 2008 వరకు SEC కమీషనర్‌గా కూడా పనిచేశాడు.

**NSD**

-------------------------

**SHUKLA: JAIRAJ MP-I**
**05.12.2024**
**ODISHA - PREZ VISIT**

President Droupadi Murmu, who is on a five-day visit to her home state Odisha from Tuesday, will attend the 40th convocation of Odisha University of Agriculture and Technology in Bhubaneswar today. She is also scheduled to inaugurate the Bhubaneswar Judicial Court Complex, a five-storey building with state-of-the-art amenities including 55 court rooms, record rooms, a library and a conference hall this afternoon. The President will visit her home district Mayurbhanj from tomorrow to interact with residents of Uparbeda village, her birthplace. She will also interact with students and teachers at the Mahila Mahavidyalaya in Rairangpur. President Murmu is also scheduled to lay the foundation of Bangiriposi-Gorumahisani, Buramara-Chakulia and Badampahar-Kendujhargarh railway lines, a tribal research and development centre, Dandbose airport and a sub-divisional hospital in Rairangpur on Saturday. Security cover has been tightened in Bhubaneswar for the President's visit.

**PRAKASH DASH/BHUBANESWAR/MAIL/0700**

**SHUKLA MP-I**
**05.12.2024**
**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast thunderstorms with lightning at isolated places over Konkan, Goa, Madhya Maharashtra, Karnataka, Coastal Andhra Pradesh, Yanam and Rayalaseema today. According to the IMD, squally weather conditions are likely to prevail over northern parts of the southeast Arabian Sea adjoining Lakshadweep and the east-central and southwest Arabian Sea today. The weather department has advised fishermen to avoid venturing into these areas.

IMD further predicted a gradual fall in minimum temperatures by 3 to 4 degree Celsius over the Northwestern region of the country during the next 3 days. The met department also forecast smog and mist in the morning and night hours in Delhi NCR with clear sky during the day.

**<><><>PRIYA/0625HRS**

**SHUKLA: JAIRAJ MP-I 05.12.2024**
**REV. ISRO - PROBA 3**

Indian Space Research Organisation (ISRO) has rescheduled the launch of European space agency's PROBA-3 spacecraft due to an anomaly detected in the satellite. It will now be launched at 4:12 PM today onboard PSLV-C59 from the Satish Dhawan Space Centre in Sriharikota. Earlier, the mission was scheduled to be launched at 4:08 PM yesterday. More from our Correspondent:

**V/C-SUDHINDRA**

The launch of PROBA 3 satellites by ISRO is a shining example of global partnership exemplifying the engineering excellence of ISRO. This will be the 61st flight of PSLV and 26th using PSLV-XL configuration. The launch vehicle standing tall in the spaceport in Sriharikota in Andhra Pradesh will place PROBA 3 satellites into a unique highly elliptical orbit reinforcing PSLVs reliability for complex orbital deliveries. The orbit will be 60,530 kms farthest from Earth at apogee and 600 kms nearest to Earth at Perigee with an inclination of 59 degrees. There are two satellites which will be launched together by placing one on the top of another and separating in space.Sudhindra, Akashvani News, Bengaluru.

**SUDHINDRA/BENGALURU/MAIL/0724**

**SHUKLA: JAIRAJ MP-I 05.12.2024**
**REV. MAHA - SWEARING-IN**

Senior BJP leader Devendra Fadnavis will be sworn-in as Chief Minister of Maharashtra for a third time today. Governor C P Radhakrishnan will administer him the oath of office and secrecy at Mumbai's historic Azad Maidan at 5.30 PM. Mr Fadnavis was unanimously elected the leader of BJP Legislature Party yesterday. Mr Fadnavis, along with allies, Shiv Sena chief Eknath Shinde and NCP chief Ajit Pawar met Governor yesterday who invited him to form a new government in the state. Devendra Fadnavis will

become the 21st Chief Minister of the state. Along with him, the state's cabinet ministers are also expected to be sworn in. Prime Minister Narendra Modi, Senior Union Ministers, Governors, Chief Ministers of NDA-ruled states, party officials, and leaders of Mahayuti are scheduled to attend the ceremony. Invitations have also been extended to spiritual leaders, seers, artists, and authors, among others. Elaborate arrangements are being made for the swearing-in ceremony, as a large number of attendees are expected. With this swearing-in, 44 years-old Devendra Fadnavis will begin his third term as the Chief Minister of Maharashtra. Hailing from Nagpur,  54 year old Mr. Fadnavis is known to be a soft-spoken, well-educated and an able administrator. Prarthna, Akashwani News, Mumbai.

**PRARTHNA/MUMBAI/MAIL/0723 HRS.**

**PKM DP-I 05.12.2024**

**BHUTAN KING - INDIA**

Bhutan's King Jigme Khesar Namgyel Wangchuck, and Queen Jetsun Pema Wangchuck reached New Delhi this morning on a two day visit to India. External Affairs Minister Dr. S. Jaishankar received them at the airport. During the visit, the King of Bhutan will meet Prime Minister Narendra Modi. Dr. Jaishankar and senior officials of the government will also call on the King of Bhutan.

India and Bhutan enjoy unique ties of friendship and cooperation, which are characterized by mutual understanding and trust. The visit shall provide both sides an opportunity to review the entire gamut of bilateral cooperation and advance  bilateral partnership.

**<><>DIPENDRA/1040**

**SHUKLA MP-II 05.12.2024**

**TRUMP - ATKINS NOMINATION**

US President-elect Donald Trump has nominated Paul Atkins, a former commissioner of the US Securities and Exchange Commission (SEC) to be the agency's chairman. In a social media post, Trump said, Paul is a proven leader for common sense regulations.

Paul Atkins is the CEO and founder of a risk management consultancy, Patomak Global Partners. Earlier under President George W. Bush, he has also served as a SEC commissioner from 2002 to 2008. In US, SEC protects investor's rights and maintain fair market practices.

**OMVESH/IANS/0746**

**PKM::KR DPP**

**05.12.2024**

**OPPOSITION-PROTEST**

Opposition MPs today staged a protest march in Parliament House over the issue of alleged bribery charges against a prominent business group. Leader of Opposition in the Lok Sabha Rahul Gandhi joined the protest along with other MPs of Congress as well as leaders of DMK, RJD and others. While raising slogans, they were demanding JPC probe into the matter.

Meanwhile, Union Minister Giriraj Singh has hit out at the opposition for its protest in Parliament House. Talking to media outside Parliament, Mr Singh termed it as drama.

**(BYTE - GIRIRAJ SINGH)**

**<><>PARLIAMENT TEAM/1142 HRS.**

**PKM::KR DPP**

**05.12.2024**

**RAJYA SABHA - ADJOURNED**

Rajya Sabha has been adjourned till 12 noon following ruckus after BJP MP Sudhanshu Trivedi raised the issue of suspicious attacks on national interest from abroad. During Zero Hour, when Mr Trivedi raised the issue, Chairman Jagdeep Dhankhar said it is a serious matter and allowed him to speak beyond the stipulated time. The opposition members objected to the decision. The Rajya Sabha Chairman assured opposition members that they will also be allowed to speak on this issue. As a noisy scene prevailed, the Chairman adjourned the House till 12 noon.

**<><>PARLIAMENT TEAM/1154 HRS.**

**SHUKLA: JAIRAJ MP-I**

**05.12.2024**

**JHARKHAND-CABINET EXPANSION**

Jharkhand Chief Minister Hemant Soren will expand his cabinet today. Governor Santosh Kumar Gangwar will administer the oath of office and secrecy to the ministers at a function at Raj Bhawan in Ranchi at 12.30 PM. A total of eleven ministers are scheduled to be inducted into the cabinet. JMM will have six Ministers, Congress four and there will be one minister from RJD. JMM General Secretary Supriyo Bhattacharya said, cabinet will represent all regions of Jharkhand. Hemant Soren had taken oath as chief minister of Jharkhand on November 28.

**KK LAL/JHARKHAND/MAIL/0653**